నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 26 ఆగష్టు 2025
పేజీలు 8

# హాట్ సీట్ @23



◆ టీడీపీ జిల్లా అధ్యక్ష పదవికి భలే డిమాండ్
◆ భారీగా దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులు
◆ కష్టపడ్డ వారికే పదవులు అంటున్న పార్టీ
◆ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ప్రస్తుతం వారి పనితీరు బట్టే అవకాశాలు
◆ రాయచోటిలో రాజంపేట పార్లమెంట్ విస్తృత సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రకటన
◆ చంద్రబాబుదే తుది నిర్ణయం,,,
◆ హాట్ సీట్లో కూర్చునేది ఎవరు?

2లో





## జిల్లా అధ్యక్ష పదవికి పంతగాని దరఖాస్తు

-పార్టీ కోసం కష్టపడ్డ వారికి అడిగే అర్హత ఉంది,,,

- కష్టపడ్డ వారికే పదవులు కేటాయించాలి,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్ష పదవి కోసం సోమవారం రాయచోటిలో జరిగిన త్రీసభ్య కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష పదవికోసం మిగతా 2లో






“అన్నమాచార్య” అవినీతి సామ్రాజ్యంపై

## పోటెత్తిన ఫిర్యాదులు

-అధికారులకు అమితమైన ఆదాయం

- నోటీసులు తూచ్.. తొలగింపులు తూతూ మంత్రం

- దృష్టి సారించని ప్రభుత్వం



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 25 ఏళ్లప్పుడు రాజంపేట శివార్లలోని బోయిన పల్లి వద్ద ప్రారంభించిన ఇంజనీరింగ్ కాలేజీ మొదలుకుని ఈ ఏడాది అనంతయ్యగారిపల్లె వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూముల వరకు ఎన్నో అక్రమాలు.. ఎంతో అవినీతిపై ఏడాది నుంచి ఫిర్యాదులు పోటెత్తుతున్నాయి. తాళ్లపాక చెరువులో కాలేజీ కట్టి దాన్ని యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లిన వ్యవహా రంపై ప్రధానమంత్రికి ఫిర్యాదు వెళ్తే దాన్ని అందుకున్న ప్రస్తుత కలెక్టర్ ఆ కబ్జాలన్నీ గుర్తించామని, వాటిని తొలగించామని, ఆయా స్థలాలను ప్రజోపయోగ పనులకు కేటాయించేశామని శుద్ధ అబద్ధం చెప్పి కబ్జాలను, కబ్జాదారులను కాపాడాడు. ఫిర్యాదు చేసింది సామాన్యుడేంకాదు. హై కోర్టు బార్అసోసియేషన్ సభ్యుడైన న్యాయ వాది. అయినా కలెక్టర్ దానిపై ప్రభుత్వానికి తప్పుడు రిపోర్ట్ పంపాడు. దీనిపై ఆగ్రహిం చిన ఆ న్యాయవాది మొత్తం వ్యవహా రంపై ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడానికి అన్నీ సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.

### తప్పుడు రిజిస్ట్రేషన్లపై ఫిర్యాదులు

అలాగే బోయినపల్లి వద్ద ఆ మిగతా 2లో

## మురుగునీటి కాలువను నిర్మించి ఇబ్బంది లేకుండా చూడండి

**- అధికారులకు మునెప్ప కాలనీ వాసుల విజ్ఞప్తి**



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం, మునెప్ప కాలనీ, గంగోత్రి కళ్యాణ మండపం వెనుక వైపు ఉన్న నివాస ప్రాంతవాసులు మురుగునీటి కాలువలు,దారి లేకుండా ఉండడంతో ఇబ్బంది పడుతున్నట్లు విన్నవించారు.సోమవారం ఈ మేరకు సమస్య ఉన్న ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్లకు ఫిర్యాదు చేశారు.కాలనీలో ఉంటున్న పురుషోత్తం మాట్లాడుతూ అమ్మచెరువు నుండి వచ్చే నీళ్లు నీరుగట్టువారిపల్లి,మునెప్ప కాలనీ మీదుగా లింగిసెట్టిచెరువులోకి వర్షపు నీరు వెళ్లడం జరుగుతుందన్నారు.కాలనీ చివరన ఉన్న భూ యజమాని కంచి ఏర్పాటు చేయడం వల్ల దారి లేకుండా పోయిందన్నారు.అంతేకాకుండా ఎన్నో సంవత్సరాలుగా ఉన్న మురికినీటి కాలువను తొలగించారన్నారు.దీనివల్ల నివాస ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు దిగువకు వెళ్లకుండా,తాము నివాసం ఉంటున్న ప్రదేశంలోనే నిల్వ ఉంటున్నట్లు పేర్కొన్నారు. మురుగునీరు వల్ల దుర్వాసన వస్తుందని,దోమల బెడద అధికంగా ఉందని తెలియజేశారు. దారి లేకపోవడం వల్ల పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు.తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని స్థానికులు నిరసన వ్యక్తం చేశారు.వెంటనే మున్సిపల్ కమిషనర్,తహసీల్దార్ కాలనీని సందర్శించి తమకు న్యాయం చేయాలని,సత్వరమే మురుగునీటి కాలువను ఏర్పాటు చేయాలని కోరారు.

## "అన్నమాచార్య" అవినీతి సామ్రాజ్యంపై

# పోటెత్తిన ఫిర్యాదులు

**(మొదటి పేజీ తరువాయి)**ట్రస్టు పేరిట ఆక్రమణలో ఉన్న, నిర్వాహకుల పేరిట తప్పుడు రిజిస్ట్రేషన్లు జరిగిన రూ.200 కోట్ల విలువైన స్థలాలకు(కాలేజీలు, కళ్యాణ మండపం, హైవే పక్కనున్న యూనివర్సిటీ ప్రవేశద్వారం దగ్గరున్న స్థలం, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనున్న ఖాళీ స్థలం) సంబంధించి ఆధారాలతో సహా ఐజీఆర్ఎస్ కు గత ఏడాది సెప్టెంబర్ 10న ఫిర్యాదు చేస్తే అది ఇప్పటికీ "ఆటో ఎస్కలేటెడ్" అంటోంది. అలాగే ఈ ఏడాది ఆ ట్రస్టు పేరిట రిజిస్టరైన పుల్లంపేట మండలం అనంతయ్యగారిపల్లెకు సంబంధించిన భూములపైనా ఆధారాలతో సహా జూన్ 19వ తేదీ ఐజీఆర్ఎస్ కు ఫిర్యాదు చేసినా అది కూడా ఇప్పటికీ "ఆటో ఎస్కలేటెడ్" అని చూపిస్తోంది.

### అధికారులు కబ్జాదారుల తొత్తులు

వీటికితోడు సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి లోకేష్ కు, ఆయా విభాగాల ఉన్నతాధికారులకు కూడా అనేక ఫిర్యాదులు వెళ్లాయి. వీటికితోడు పత్రికల్లో పదుల సంఖ్యలో కథనాలు వస్తూనే ఉన్నాయి. అయినా పూర్తిస్థాయిలో చర్యలు లేవు. మొదట్లో పై స్థాయిలో స్పందించడం వల్ల ఇక్కడి అధికారులు అన్నమాచార్య యూనివర్సిటీకి నోటీసులు ఇచ్చారు. కొంత ప్రహరీ తొలగించారు. ఆ తర్వాత యూనివర్సిటీ యాజమాన్యానికి తొత్తులైపోయారు. కబ్జాలను తొలగించడానికి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవడానికి చట్టప్రకారం ఇసుమంత అడ్డంకి లేకున్నా వాటిని రక్షించడానికే ఉద్యోగం చేస్తున్నట్లు పని చేస్తున్నారు.

### ప్రభుత్వానికి అప్రతిష్ఠ

తాళ్లపాక చెరువు, ప్రభుత్వ భూముల కబ్జాలపై ప్రధానమంత్రికి ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడంతో ఫిర్యాదుదారులు గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. ఇందులో కింది స్థాయిలో తాళ్లపాక పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్ మొదలుకుని అన్నమాచార్య యూనివర్సిటీ వీసీపైనా, తహసీల్దారు, సబ్ కలెక్టరు, కలెక్టరుతోపాటు రెవెన్యూ, పర్యావరణ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలను కూడా పార్టీలుగా చేర్చారు. పక్కాఆధారాలు చూపి పాలకులకు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు లెక్క చేయడం లేదని, గ్రామస్థాయిలో బాధ్యులు అది తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని అందుకే అందరినీ బాధ్యుల్ని చేశామని ఫిర్యాదుదారులు చెబుతున్నారు. మొత్తమ్మీద ప్రభుత్వం కూడా ప్రత్యర్థి కావాల్సి వచ్చింది. హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం పడితే అక్కడ కూడా ప్రభుత్వాన్ని పార్టీగా చేయాల్సి వస్తుంది. పక్కా ఆధారాలు ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కోర్టు ప్రశ్నిస్తే ప్రభుత్వం తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.

### ఆ అవసరం మాకేంటి?

ఆ యూనివర్సిటీ వాళ్లు ప్రతి ఎన్నికల్లోనూ తమ పార్టీని ఓడించడానికి డబ్బులు ఇస్తారని, మొన్న ఎన్నికల్లో కూడా కోట్లు కుమ్మరించారని, మరకలు అంటించుకుని మరీ వాళ్ల కబ్జాలను కాపాడాల్సిన అవసరం తమపార్టీకి లేదని టీడీపీ శ్రేణులు చెబుతున్నాయి. అధికారులను మ్యానేజ్ చేసుకోవడం ద్వారా మాత్రమే చర్యలు లేకుండా చేసుకుంటున్నారని అంటున్నాయి. భూమి యాజమాన్య పత్రాలు, భవనాల అనుమతులు, లోకేషనూ పరిశీలించకుండానే చట్ట సవరణ చేసి మరీ ఆ కాలేజీకి యూనివర్సిటీ హోదా ఇచ్చింది కూడా గత ప్రభుత్వమే కావడం వారి మాటలకు బలాన్ని చేకూర్చుతోంది. మొన్నటివరకూ ఇక్కడ టీడీపీకి ఇన్చార్జి లేకపోవడం, ఆ పార్టీలో రెండు మూడు వర్గాలు ఉండటం వల్ల స్థానిక నాయకులు ఈ సమస్యపై దృష్టి సారించి ఉండరని, ఇప్పుడు ఆ సమస్యలన్నీ తీరిపోయాయి కాబట్టి దృష్టి సారించి కబ్జాలను తొలగింపజేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.






# హాట్ సీట్ @ 23

**సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన పార్లమెంటరీ స్థాయి విస్తృత సమీక్ష సమావేశంలో హాట్ సీటుకు ఏకంగా 23 మంది దరఖాస్తు చేసుకోవడంతో జిల్లా అధ్యక్ష పదవి ఏంటో అధికారంలో ఉండగా అందరికి అర్థమవుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధ్యక్షపదవి చేపట్టి పార్టీని సమర్థవంతంగా నడిపి ప్రస్తుతం రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా ఉన్న చమర్తి జగన్మోహన్ రాజు జిల్లా అధ్యక్షులుగా ఉండేవారు. అయితే చమర్తి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడంతో ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవికోసం పార్లమెంటరీ స్థాయిలో వివిధ పదవులకోసం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అయితే జిల్లా అధ్యక్ష పదవి కోసం ఏకంగా 23 మంది దరఖాస్తు చేసుకోవడంతో అధికారంలో ఉంటే ఆ సీటు ఎంత హాటో దరఖాస్తులు చూస్తే అర్థమవుతుంది.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పదవి చేపట్టేందుకు ఒక్కరు కూడా ఇష్టపడేవారు కాదు. అయితే ఆ సమయంలో పదవులు చేపట్టి అష్ట కష్టాలు పడ్డవారున్నారు. అయితే నేడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ప్రతి ఒక్కరికి ఏదో ఒక పదవి కావాలని ఆశ కలుగుతుండడంతో సోమవారం నాడు రాయచోటి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఇతర అనుబంధ విభాగాల కోసం దరఖాస్తులు కోరడంతో అధ్యక్ష పదవికి 23 మంది, ఇతర పదవుల కోసం వందల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఎంపికల కోసం టిడిపి అధిష్ఠానం త్రిసభ్య కమిటీ వేసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత రాజంపేట టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో చేపట్టారు.

### అధ్యక్ష పదవి రేసులో 23 మంది,,

అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్ష పదవి కోసం 23 మంది దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఇందులో చాలామంది పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా వైసిపి పార్టీపై పోరాడి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఇబ్బందులు పడడమే కాకుండా ఇప్పటికే కేసులు కూడా ఎదుర్కొంటున్నారు. అయితే ఎప్పుడు లేని విధంగా దరఖాస్తులు స్వీకరించి ప్రజల మధ్యలోనే తెలుగుదేశం పార్టీ ఈ అధ్యక్ష పదవికి సంబంధించి దానికి అనుబంధంగా ఉన్న పదవులకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడంతో భారీగానే ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో చాలామంది టీడీపీలో సీనియర్లు కావడం, మరి కొంతమంది చంద్రబాబుకు దగ్గరగా ఉండడం, మరి కొంతమంది ఆర్థికంగా బలంగా ఉండడం, మరి కొంతమంది సామాజికంగా బలంగా ఉండడం, మరి కొంతమంది రాజకీయంగా బలంగా ఉండడం, ఇలా ఒకటేమిటి వాళ్ళ బలం ఏమిటో చూపుతూ, పార్టీ కోసం వారు చేసిన కృషిని తెలియజేస్తూ చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు.మరి ఈ 23 మందిలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందో అధినేతకే ఎరుక.

### కష్టపడ్డ వారికే పదవులు,,,

పార్టీకి కష్టపడి పనిచేసే, విధేయులుగా ఉన్న వారికే పదవులు లభిస్తాయని, మనం ఎన్ని చెప్పుకున్నా మనం గతంలో చేసిన పనులు, ప్రస్తుతం చేస్తున్న పనులు పనితీరు బట్టే అవకాశాలు ఉంటాయని త్రిసభ్య కమిటీ చైర్మన్ ఆనం రామనారాయణరెడ్డి తెలియజేశారు. సోమవారం రాయచోటి పరిధిలోని సుధా కన్వెన్షన్ హాలులో రాజంపేట పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అధ్యక్షతన జిల్లా పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ పార్లమెంట్ కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలు ఏర్పాటు చేయడానికి నియమించిన త్రిసభ్య కమిటీ సమావేశం లో ఆశావహుల నుండి వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు సూచించిన పేర్లు ను అధిష్ఠానం కు పంపిస్తాం అని త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు.




కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రి వర్యులు రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి,చమర్తి జగన్ మోహన్ రాజు, జిల్లా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిసభ్య కమిటీ సభ్యులు మాట్లాడుతూ అనాదిగా పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు ఎప్పుడు రుణపడి ఉంటామని, కార్యకర్తలే పార్టీకి పునాది బలమని, వారి త్యాగం వల్లే పార్టీ విజయాలు సాధించిందని, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తల శ్రమను గుర్తించి, వారికి పూర్తి అండగా ఉండడం మన బాధ్యత. భవిష్యత్తులో కూడా కార్యకర్తల ఉత్సాహం, కృషితో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తప్పనిసరిగా పార్టీకి కష్టపడ్డ వారికి సముచిత పదవులు లభిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్ని వీరాంజనేయులు, వై నాగేశ్వర యాదవ్ ,ఎమ్మెల్య లు షాజహాన్ బాషా, నియోజకవర్గ ఇన్చార్జిలు ముక్కా రూపానంద రెడ్డి, జయచంద్ర రెడ్డి, చల్లా రామచంద్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కె.కె. చౌదరి, నాగేశ్వర నాయుడు, చైర్మన్ వి. చంద్రశేఖర్ మరియు పలువురు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష పదవికి పంతగాని దరఖాస్తు



**(మొదటి పేజీ తరువాయి)**టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, యువనాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలోని రిసెప్షన్ నందు తన దరఖాస్తుతోపాటు బయోడేటాను అందించి, నాయకులకు తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తమకు అమ్మ లాంటిదని, ఆ అమ్మను కాపాడుకునేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొన్నామని, ఆర్థికంగా మానసికంగా శారీరకంగా కూడా ఇబ్బందులు పడ్డామని, పార్టీకి కష్టపడ్డ వారికి పదవులు కేటాయించే అవకాశము ఉందని చెప్తున్న సమయంలో తమను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలలోను తమకు ప్రత్యేక గుర్తింపు ఉందని, అన్ని వర్గాలను కలుపుకుపోయే సామర్థ్యం కూడా ఉందని, అందుకే జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నానని, పార్టీ కోసం కష్టాన్ని గుర్తించి, తనకు పదవి కేటాయిస్తే శక్తివంచన లేకుండా తమ బాధ్యతలు నెరవేర్చి పార్టీ మరింత పటిష్టతగా తయారయ్యేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## పాస్పోర్ట్ పోయినవి

**అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామానికి చెందిన పోశల సుధాకర్ అను నాయొక్క పాస్పోర్ట్ కె.వి పల్లి మండలం గర్నిమిట్టకు కువైట్ నుండి వచ్చిన లగేజ్ ఇవ్వడానికినా గ్రామం నుండి పోతుండగా గర్నిమిట్ట ప్రాంతంలోపోయినది. నాపాస్పోర్ట్ నెంబరు V4310730 ఎవరికైనా దొరికినచో 95503 75982 ఫోన్ నెంబర్కు తెలియజేయాలని కోరుకుంటున్నాను.**

**ఇట్లు**
**పోశల సుధాకర్**
**చిట్లూరు రామాపురం మండలం**
**అన్నమయ్య జిల్లా. 95503 75982.**

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి



**సుండుపల్లె మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పథకం తిమ్మసముద్రం టెక్నీకల్ అసిస్టెంట్ గోవిందయ్య సూచించారు.మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామానికి చెందిన మిక్కిలినేని శివాజి నాయుడు ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకంలో భాగంగా మంజూరయిన మామిడి మొక్కలు నాటడానికి కూలీలు చేస్తున్న గుంతలు తీసే పనులను సోమవారం టెక్నీకల్ అసిస్టెంట్ గోవిందయ్య క్షేత్ర సహాయకుడు ప్రశాంత్ తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన కూలీలతో మాట్లాడుతూ ఉపాధి నిబంధనల మేరకు ప్రతి రోజు పని చేస్తే మూడు వందల రూపాయల కూలీ వేతనం లభిస్తుందని పేర్కొన్నారు.మూడు వందల రూపాయల కూలి వచ్చేవిధంగా పని చేసుకోవాలని తెలిపారు.

## సొంత నిధులతో తోటిమాలపల్లికి తాగునీటి వసతిని కల్పిస్తాం : ఎంపీపీ రాజమ్మ



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం పెద్దినేని కాలవ గ్రామం తోటి మాలపల్లి ప్రజలుకు "నీటి కొరత" "నీటి నిల్వ" సమస్య ఉందని మూడే రాజమ్మ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సానుకూలంగా స్పందించి గ్రామపంచాయతీ నిధులు లేకపోవడంతో తోటి మాలపల్లికి సొంత నిధులతో "బోరును" వేయించి తాగునీటి సమస్య తీరేలా చొరవ చూపుతానని ఎంపీపీ మూడే రాజమ్మ తెలిపారు. అనంతరం ప్రభుత్వ అధికారులను విచారించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పెద్దినేని కాల్వ గ్రామ సర్పంచ్‌కి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని పరిస్థితులలో రాజమ్మ ముందుకొచ్చి వారి సొంత నిధులను తోటిమాలపల్లికి అందిస్తామని తెలపడం ఎంతో సంతోషదాయకంగా ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సురేష్ బాబు, పెద్దినేని కాలువ పంచాయతీ సెక్రెటరీ శ్రీనాథ్ రెడ్డి, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను ఇక్కట్లకు గురిచేసిన ఎంపిడీఓ :

**-ప్రఖండ కార్యదర్శి సురేష్ కుమార్ రాజు**



**ఓబులవారిపల్లె, మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లె మండలంలో వికలాంగుల పెన్షన్ తీసి వేస్తున్న విధానం సుక్రమంగా లేదని, వారు బాల్యం నుంచి వికలాంగులుగా ఉన్నారని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి ఉమ్మలరాజు సురేష్ రాజు ఆరోపించారు. ఈ సందర్భంగా వికలాంగులు,వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఓబులవారిపల్లె ఎం పిడిఓ ను కార్యాలయం నందు వివరణ కోరగా ఆయన కడప రిమ్స్ హాస్పిటల్ కు పోయి చెకప్ చేయించుకోవాలని చెప్పారని, ఆయన తెలిసి చెప్పారా,తెలియక చెప్పారా వికలాంగులను ఇబ్బందులకు గురిచేయాలని చెప్పారా అని మండలంలోని స్థానికులు గుసగుసలు వినిపిస్తున్నాయి. శుక్రవారం ఓబులవారి పల్లె ఎంపిడిఓ ఆదేశాలను అనుసరించి రిమ్స్ హాస్పిటల్ కు పోయి విచారించగా ఇక్కడ ఎవరికి చెకప్ చేయలేదని హాస్పిటల్ సిబ్బంది తెలిపారని అన్నారు.తిరిగి ఎంపిడిఓ ను ఫోన్ చేసి అడిగితే, నేను పొరపాటు జరిగిందని అని అన్నారని వికలాంగుల తలిదండ్రులు తెలిపారు.ఓబులవారిపల్లి మండలం నుండి వికలాంగుల తలిదండ్రులు తో సహా 20 మంది కడప రిమ్స్ హాస్పిటల్ కు పోయినామని, వారు అతి కష్టం మీద పోవాల్సివచ్చిందని, వారు అనేక గురైనట్లు సురేష్ రాజు అన్నారు. గతంలో లంచాలు తీసుకొని చదరం సర్టిఫికెట్ ఇచ్చిన ప్రభుత్వ డాక్టర్లను సస్పెండ్ చేయాలని ప్రఖండ కార్యదర్శి అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న తర్వాత వికలాంగుల పెన్షన్లు వృధాప పెన్షన్లు విచారణ చేస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది అనర్హులు ఉన్నట్టుగా గుర్తించడం జరిగిందని మంచిగా వీరందరినీ అర్హులుగా చూపించి పెన్షన్ ఇప్పించిన అధికారుల్ని వాళ్ళని వదిలేసి పది సంవత్సరాలుగా తీసుకుంటున్న వీరందరి పెన్షన్ తీయడం బావ్యంగా లేదే అని ప్రఖండ కార్యదర్శి అన్నారు.

## విత్తనాలు ఎరువులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** నాబార్డు సహకారంతో ఉచితంగా అందజేస్తున్న ఎరువులు, వివిధ రకాల విత్తనాలను సకాలంలో సద్విని యోగం చేసుకోవాలని నాబార్డు డి డి ఎం విజయ విహారి సూచిం చారు. సోమవారం మండల పరిధిలోని మడితాడు పంచాయతీ కొలిమిట్ట బీడీకి సమీపంలో మాతోట పథకం క్రింద గిరిజన రైతులు పెంకగుకుంటున్న మామిడి, ఉసిరి, జామ తోటలను ఆర్ హెచ్ జి బి ఎంఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి బివి రత్నంతో కలిసి పరిశీలించారు. అనంతరం గిరిజన రైతులకు ఎరువులు విత్తనాలు పంపిణి ఉచితంగా పంపిణి చేశారు. మాతోట పథకంలో నాటుకున్న మామిడి చెట్లకు వేప పిండి ఎరువులు సకాలంలో వినియోగించుకోవాలని డి డి ఎం విజయ విహారి, రత్నం లు సూచించారు.ఇందులో భాగంగా కొలిమిట్ట, వానరాచపల్లె బిడికి, ఎగువబిడికి, ఉప్పరపల్లె రైతులకు 200బస్తాల



వేపపిండి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాబు, వీర నాగయ్య, చంద్ర నాయక్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఏర్పాట్లు

**-జనసేన నాయకులు మాదాసు నరసింహ**

**చిట్వేలి, మేజర్ న్యూస్:** ప్రతి సంవత్సరము రైల్వే కోడూరు నియోజక వర్గంలో ప్రతిస్టాత్మకంగా జరిగే పవన్ కళ్యణ్, జన్మదిన వేడుకలు చిట్వేలిటౌన్‌లో చేసేలా నియోజక వర్గ జనసేన పార్టీ తీర్మానించింది. ఈ సందర్బంగా వేదికగా అంబేద్కర్ సర్కిల్‌లోని ఆర్‌కె కల్యాణ మండపములో వేడుకలు వచ్చే నెల రెండవ తేదీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు, జరిగేటట్లు ఈ ప్రాంగణమునకు "శ్రీ దామోదరం సంజీవయ్య" ప్రాంగణముగా నామకరణం చేశారు.. అతిరధ మహారధులతోపాటు ఎన్డీఏ నాయకులు అతిధులుగా విచ్చేయనున్నారు ఈ సందర్బంగా పారిశుద్ధ కార్మికులకు మరియు గిరిజన మహిళలకు వస్త్రాల పంపిణి, గవర్నమెంట్ పాఠశాలల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, మరియు కౌలు రైతులకు నగదు ప్రోత్సాహం, మెగా రక్తదాన శిబిరం,మొక్కల




పెంపకం తదితర సేవా కార్యక్రమాలతో పాటు అన్న దానం, సత్కార కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుటకు గౌరవ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మరియు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఆధ్వర్యంలో వివిధ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని. చిట్వేలి మండలం జనసేన నాయకులు మాదాసు నరసింహ, తెలియచేసారు. ఈ కార్యక్రమానికి విజయవంతంగా పడానికి సన్నాహ కమిటీలు కూడా ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలియజేశారు.

## మురుగునీటితో మా పొలం భూసారంపై ప్రభావం

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న భూ యజమానులు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని మునెప్ప కాలనీ వద్ద సర్వే నంబర్ 415 -2లో మా పొలం ఉందని ఎగువన ఉన్న నివాసాల నుండి నిరంతరం ప్రవహిస్తున్న మురుగనీటితో మా పొలం భూసారంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని భూ యజమానులు కట్టా విజయేంద్ర,శ్యామలలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం విజయేంద్ర విలేకరులతో మాట్లాడుతూ సర్వే నంబర్ 415 -2లో మా నాన్న కట్టా ఆంజనేయులు పేరు మీద 1.30 ఎకరాల భూమి ఉందని,గత కొన్ని సంవత్సరాలుగా తాము వ్యవసాయం చేయలేదన్నారు.తిరిగి మా పొలంలో ప్రస్తుతం వ్యవసాయం చేద్దామని,ఇక్కడికి వస్తే పొలం మొత్తం మురుగునీటితో నిండిపోయిందన్నారు.దీంతో భూమిని చదును చేసుకుంటున్న సమయంలో మా సెటిల్మెంట్ భూమి గుండా తీసిన మురుగునీటి కాలంలో మూసివేశామన్నారు.అక్కడ నివాసం ఉంటున్న వారు



మురుగునీరు ఎలా వెళ్లాలని తమను ప్రశ్నిస్తున్నారన్నారు.గతంలో తహసిల్దార్ మీ పొలంలో మీరు చదను చేసుకొని వ్యవసాయం చేసుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చారన్నారు.ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశం కాదని,వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యామ్నాయంగా మురుగునీటి కాలువను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## మా స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడండి

**- తాలుకా పోలీసులకు బాధితులు ఫిర్యాదు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : కబ్జాదారుల నుండి తన స్థలాలను కాపాడాలని సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం,తవళం పోస్టు, గందోడు వారిపల్లిలో నివాసముండే జె.వేణుగోపాల్ కుమారుడు జె.వరప్రసాద్ సోమవారం తాలూకా సిఐ కళా వెంకటరమణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు అతని మామ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మదనపల్లి మండలం బి.కే.పల్లి గ్రామం, రామారావు కాలనీలో కాపురముండే పగడాల వెంకటేశ్వరరావు భార్య పి.లలిత కుమారి వద్ద నుండి మదనపల్లి మండలం,పోతబోలు గ్రామపంచాయితీ,పోతబోలు గ్రామానికి చెందిన సర్వే నెం : 153 నందు 3 ఎకరాల 54 సెంట్లపైకి ఇంటి జాగాల కోసం వేయబడిన కన్వర్షన్ కాని లేఔట్ నందు 1200 వందల చదరపు అడుగులు కలిగిన 28,29 గల రెండు ప్లాట్లు వెరసి మొత్తం విస్తీర్ణం 266.66 చదరపు గజాల ఇంటి జాగాను సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు దస్తావేజు నెం : 2776/2020న నమోదు చేయడం జరిగిందన్నారు. కొద్దిరోజులుగా తాము అలాగే ఉండిపోవడం వలన ప్రస్తుతం సదరు ప్లాట్లను కొంతమంది వ్యక్తులు భాగ్యనగర్ రియల్ ఎస్టేటుకు చెందిన 100 కోట్ల భూమిని కబ్జా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. లేఔట్ నందు వేయబడిన రాళ్ళు,గుర్తులను తొలగించి మొత్తం చదును



చేసి ఫిజికల్‌గా దానిని వ్యవసాయ భూమిగా ఫెన్సింగ్ వేయడం జరిగింద న్నారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా రిజిష్టరు చేసుకున్న ప్లాట్లలను వీరు కబ్జాచేసి సదరు భూమిని వారిఆధీనంలో ఉంచుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాకు,నా కుంటుంబానికి వీరితో ప్రాణహాని ఉందన్నారు.అంతేకాకుండా ఇందులో మొత్తం 192 మంది ప్లాట్లు కొనుగోలు చేశారని తెలిపారు.రిజిస్ట్రేషన్ పత్రాల ఆధారంగానే సదరు ప్లాట్లను కొలవాలని పిజిఆర్ఎస్ నందు ఏఎన్ఎంవై 202506161295 నెంబరుతో అన్నమయ్య జిల్లా కలెక్టరుకి అర్జీ సమర్పించడం జరిగిందన్నారు.కావున పోలీస్ అధికారులు మాకు న్యాయం చేసి మా స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై సిఐ మాట్లాడుతూ ఆ స్థలాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నప్పుడు నిర్మాణాలు చేసుకోవచ్చని తెలిపారు.నిర్మాణాలు చేసే సమయంలో ఎవరైనా అడ్డొస్తే తాము రక్షణ కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఇతరుల భూములను ఆక్రమించిన,కబ్జాలు చేసినా కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎంటర్ప్రెన్యూర్‌షిప్ డే




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు కళాశాల ఈడీసీ విభాగపు ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం ను పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యాపారవేత్తల పాత్ర దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకమని, వారు కేవలం వ్యాపారాన్ని ముందుకు నడపడం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించి సమాజానికి ఉపాధి కల్పించే శక్తిగా నిలుస్తారని తెలిపారు. ఆధునిక యుగంలో స్టార్టప్‌లు, డిజిటల్ టెక్నాలజీలు, ఇన్నోవేషన్ ఆధారితవ్యాపారాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థలో విస్తృత స్థాయిలో మార్పులు తీసుకువస్తున్నాయని అన్నారు. "ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం" ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందని, యువతలో ప్రతిఒక్కరూ వ్యాపార ఆలోచనతో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందనిసూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు కేవలం వ్యాపార రంగంలోనేకాకుండాసామాజిక వ్యాపార వేత్తల రూపంలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం,పర్యావరణసంరక్షణవంటి రంగాల్లోనూవిశేషసేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణవిభాగాధిపతులు,అధ్యా పకులు,విద్యార్థినీవిద్యార్థులుపాల్గొన్నారు. విజయవంతమైన వ్యాపారవేత్తల అనుభవాలు విన్న విద్యార్థులుభవిష్యత్తులోతమ స్వంత స్టార్టప్‌లు ప్రారంభించాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.



# బూడిదగడ్డపల్లి ప్రజలకు తాగునీటి కష్టాలు...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం మద్దినాయనిపల్లి పంచాయతీ బూడిదగడ్డపల్లిలో తాగునీరు లేక గ్రామస్తులు కొన్ని రోజులుగా కష్టాలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. మహిళలు బిందెలతో బోరు వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మంచినీటి పథకాలు అలంకార ప్రాయంగా మారాయి. దాని నుండి నీళ్లిచ్చి నెలలు గడిచిపోయాయి. మోటారు పైపులు బయటకు తీసి నెలలు గడుస్తున్న పట్టించుకునే నాథుడు లేడని, గ్రామంలో నీటి బోరు ఉందన్న ఆలోచన కూడా ప్రజలు మర్చిపోయారు. కనీసం వాడుకునేందుకు బోర్లు నీరు లేక అల్లాడిపోతున్నారు. జీవనానికి గాలి, నీరు, ఆహారం అవసరం. ప్రకృతిలో సహజ సిద్ధంగా దొరికే గాలి, నీళ్లకు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రోజువారీ అవసరాలకు వాడుకునేం దుకు, త్రాగేందుకు సైతం నీటికి గ్రామస్థులు పొలాల్లోని బోర్లు వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటూ అనేక కష్టాలు పడాల్సి వస్తుంది. అన్ని వసతులు ఉన్న నీటి కష్టాలకు అధికారుల వైఫల్యమే అని, మంచినీరు అందక పశుపక్ష్యాదులు సైతం అల్లాడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులు మునుపెన్నడు చూడలేదని గ్రామస్థులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిదులుస్పందించి ఆదుకుంటారని గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. ఉదయం బాలబోగం, చతుష్టానార్చన, పవిత్ర హెూమం, మధ్యాహ్న ఆరాధన, బలిహరణ, శాత్తుమొర, తీర్థ ప్రసాదగోష్ఠి చేపట్టారు. అనంతరం ఉదయం 9 గంటలకు శ్రీ సీతా సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు ఘనంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వ హించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులకు, కౌతుకమూర్తులకు, స్నపనమూర్తులకు, బలిమూర్తులకు, విష్వక్సేనులవారికి, ద్వార పాల కులకు, గరుడాళ్వార్‌కు, యాగశాల లోని హెూమగుండాలకు, బలిపీఠానికి, ధ్వజస్తంభానికి, ఆలయం ఎదురుగా గల ఆంజనేయస్వామివారికిపవిత్రాలు సమర్పించారు. సాయంత్రంపవిత్రహెూ మం, నివేదన, శాత్తుమొరజరుగనున్నాయి. కార్యక్ర మంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్‌శ్రీ హనుమ ంతయ్య, టెంపుల్‌ఇన్స్పెక్టర్‌శ్రీనవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# "సేనతో సేనాని" కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం, జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు విశాఖపట్నంలో ఈ నెల 28,29,30వ తేదీలలో జనసేన పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'సేనతో సేనాని' కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాజంపేటజనసేన నాయకులు,మాజీజెడ్పీటీసియల్లటూరు శివరామరాజుపాల్గొని జనసేన శ్రేణులు, అభిమానుల సమక్షంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యల్లటూరు శివరామరాజు గారు మాట్లాడుతూ, "సేనతో సేనాని" కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని, ప్రతిఇంటికిపార్టీ సిద్ధాంతాలను చేరవేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ రవి, ఆకుల చలపతి, గాజుల కులాయప్ప, పివిఆర్ కుమార్ , పెడకాల సుధాకర్‌రాయల్,మన్నేరు వెంకట సుబ్బయ్య , పలుకూరి శంకర్, కొండేటి రవి కుమార్, మౌలా,పత్తినారాయణ,పూల లక్ష్మీ నరసయ్య, సారా రాజేష్ ,గూడూరు శ్రీనివాసరాజు , నారబోయిన ప్రసాద్ , వీరయ్య , తేజేష్, వేణు , మోహన్ ,నరేష్, రాజా , ఇమ్రాన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి కార్యకర్తల సమావేశం : కార్యకర్త లేనిదే నాయకుడు లేడు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల స్థాయి కార్యకర్తల సమావేశం. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించుకుని అనంతరం కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని కార్యకర్తలు లేనిదే నాయకుడు లేడని కుటుంబం అన్నాక ఏవైనా చిన్న చిన్న వస్తూ ఉంటాయి అని సమస్యలు వస్తూ ఉంటాయి అని సమస్యలు ఉంటే కూర్చొని చర్చించుకుందాం అని రాబోయే రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని మీ అందరి సహకారంతోనే నేను నాలుగు సార్లు శాసనసభ్యులుగ గెలవగలిగానని ఎవరికి ఏ సమస్యలున్నా మేము అండగా ఉంటామని ఎవరు ఎక్కడ ఆధైర్యపడవద్దని లివైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు అన్నారు. వైఎస్ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ: కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని వారంలో ఆరు రోజులు పార్టీ కార్యాలయంలోనే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సమస్య నా సమస్యగా భావిస్తూ అన్ని పరిష్కరిస్తూ మరింత ఉత్సాహంతో మీ అందరి సహకారంతో ముందుకు వెళతానని ఎక్కడ ఏ సమస్య ఉన్న తమ వద్దకు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, జిల్లా కోఆప్షన్ సభ్యుల అన్వర్ భాష, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,సీనియర్ నాయకులు పంజమ్ వేణుగోపాల్ రెడ్డి, యువ నాయకులు పంజం శ్రీవర్ధన్‌రెడ్డి,కౌరెడ్డిసిద్దయ్య,పర్వతంవిజయ్‌కుమార్ రెడ్డి, వైయస్సార్సీపి కార్యకర్తలు,సర్పంచులు,ఎంపీటీసీలు,తదితరులు భారీగా పాల్గొన్నారు.



# శెట్టిగుంటలో మెరిసిన ఆణిముత్యం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా శెట్టిగుంట గ్రామానికి చెందిన ఓ పేద రైతు కుటుంబం లో మెరిసిన ఆణిముత్యం షేక్ షుకూర్ కుమార్తె షేక్ షర్ఫున్ నిషా జిల్లా స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 87.5 మార్కులతో నాలుగవ ర్యాంకు సాధించారు. మరియు మహిళా క్యాటగిరిలో జిల్లాలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఆకుటుంబాన్నికలిసినూతన ఉపాధ్యాయురాలు ను శుభాకాంక్షలు తెలిపి అభినందించిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ జుబేర్ మాట్లాడుతూ ముస్లిం సమాజంలో నిరక్షరాస్య శాతం చాలా ఎక్కువ ఇలాంటి చదువు కోసం పట్టుదల గల విద్యార్థులను పురోత్సాహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభివర్ణించారు. సమాజంలోగల వెనుకబాటుతనాన్ని తరిమికొట్టి చదువుఅనే జ్ఞానాన్ని మన జీవితాల్లో వెలుగులా నింపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు అందరూ చదవాలి అందరూఎదగాలి. అనేనినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ మౌలా,షేక్ అన్వర్ భాష ,షేక్‌కాలేషా, షేక్‌జమాల్‌బాషాషేక్ షానవాజ్, సయ్యద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి



– నిర్దిష్ట కాల పరిమితిలోగా అర్జీలను పరిష్కరించండి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులనుఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో నిశితంగా అర్జీలను పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులు అంగన్వాడి సెంటర్లు, మధ్యాహ్న భోజన పథకం, ఎస్ డబ్ల్యు పిసి, గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించి సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

పిజిఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు : చిట్వేలు మండలం తుమ్మ కొంద గ్రామానికి చెందిన పుల్లగంటి ఈశ్వరమ్మ తనకు హౌస్ ఫోల్డ్ మ్యాపింగ్ లో ఇతర వ్యక్తుల పేర్లు ఉండటం వల్ల నాకు వితంతు పెన్షన్ మంజూరు కావడం లేదని, పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వీరబల్లి మండలం గండికోట గ్రామహరిజన వాడ కు చెందిన అంజనమ్మ బియ్యం కార్డు నందు తమ పేరును పునరుద్ధించ వలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్‌కుదరఖాస్తుసమర్పించుకున్నారు. మదనపల్లి మండలం వెంకప్ప కోట గ్రామపంచా యతీ పరిధిలోని పున్నూరు వాండ్లపల్లి కు చెందిన ఎస్. జయమ్మ రెండు సంవత్సరాలుగా వికలాంగుల పెన్షన్ వస్తుండేదని, ప్రస్తుతం తనకు పెన్షన్ రద్దు అయినట్లు సచివాలయం వారు తెలపడం జరిగిందని, సదరం సర్టిఫికెట్లు 69 శాతం వికలాంగత్వం ఉన్నందున నాకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగాజిల్లాకలెక్టర్‌కువిన్నవించు కున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగాపరిష్కరించాలనిసంబంధిత అధికా రులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ప్రత్యేక సంభాషణ సెషన్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వారు బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థుల కోసం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జే.ఎన్.టి.యు) అనంతపురంలోని మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బీసీడీఈ) కార్యదర్శి అండ్ సీఈఓ మరియు ఏపీ స్టేట్ సెంటర్‌లోని ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఛైర్మన్ డాక్టర్ ఏం.ఎల్.ఎస్ దేవ కుమారుతో ఎన్.ఎస్.ఎస్ పై సోమవారం ప్రత్యేక సంభాషణ సెషన్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరించారు.సమాజ అభ్యున్నతికి సాంకేతిక జ్ఞానాన్ని ఎలా సమర్థవంతంగా అన్వయించ వచ్చో ఆయన ఈ కార్యక్రమంలో హైలైట్ చేశారు.సామాజిక బాధ్యత మరియు సేవా దృక్పథం భవిష్యత్ ఇంజనీర్ల ముఖ్యమైన లక్షణాలని,జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ఆయన కోరారు.గ్రామీణాభివృద్ధి,పర్యావరణ స్థిరత్వం సమాజ సంక్షేమానికి దోహదపడే ప్రాజెక్టుల లో వారి సృజనాత్మకత మరియు నైపుణ్యాలను ఉపయోగించుకునేలా విద్యార్థులను ఆయన ప్రేరేపించారు.బి.సి.డి.ఈ కింద వివిధ కార్యక్రమాలగురించికూడాఆయన మాట్లాడారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా ప్రభావవంతమైన ప్రాజెక్టులపై పని చేయడానికి అవకాశాలనుఅన్వేషించమనివిద్యార్థులను ప్రోత్సహించారు. మిట్స్ యూనివర్సిటీలోని విద్యార్థులు ఈ యెన్. ఎస్. ఎస్ ద్వారా సమాజానికి ఉపయోగపడే ఎన్నో సేవకార్యక్రమాలనుఆయనగుర్తుచేస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్‌కో–ఆర్డినేటర్ రాజేష్,ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ చంద్ర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లిలో సందడి చేసిన ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్




- అట్టహాసంగా చందన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- ప్రారంభోత్సవ డిస్కౌంట్ ఆఫర్లతో కొనుగోలు దారులతో కిక్కిరిసిన మాల్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సోమవారం చందన షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభమైంది.కిరిసిన పుర ప్రజల నడుమ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.అలాగే చందన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ప్రముఖ తెలుగు చలనచిత్ర కథానాయికి ఐశ్వర్య రాజేష్,అలాగే క్యారెక్టర్ ఆర్టిస్ట్ మాస్టర్ రేవంత్ (బుల్లి రాజు)లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.హీరోయిన్ వస్తుందన్న సమాచారంతో పెద్ద సంఖ్యలో పురప్రజలు చందన షాపింగ్ మాల్ వద్దకు చేరుకొన్నారు.షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ డిస్కౌంట్ ఆఫర్ తో కొనుగోలుదారులతో మాల్ కిక్కిరిసింది.ఈ సందర్బంగా ప్రజలను నియంత్రించడానికి పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.ఈ సందర్బంగా మదనపల్లిలో చందన షాపింగ్ మాల్ ను పురప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.రోజురోజుకీ వాణిజ్య సముదాయాలు మదనపల్లిలో ఏర్పాటు కావడంతోనే మదనపల్లి ఖ్యాతి ఇనుమడింప చేయడంతోపాటు ప్రత్యేక గుర్తింపు వస్తోందన్నారు.మదనపల్లి ప్రజల విశ్వాసాన్ని చందన షాపింగ్ మాల్ కోరుకుంటుందని పేర్కొన్నారు.ఈ షాపింగ్ మాల్ ఏర్పాట్లు స్వాగతిస్తున్నట్లు చెప్పారు.కాకుండా ఇందులో 250 మందికి ఉపాధి కల్పించడం,అందులో 200 మంది స్థానికులకు అవకాశం ఇవ్వడం పట్ల వారిని కొనియాడారు.అలాగే చందన గ్రూప్ ఆఫ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ తమ షాపింగ్ మాల్ లో అన్నివర్గాల ప్రజల అవసరాలకు తగ్గట్టుగా కనిష్ట స్థాయి నుంచి గరిష్ట స్థాయి వరకు నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.అలాగే షాపింగ్ మాల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని డిస్కౌంట్ ఆఫర్స్ ను కొనుగోలు దారులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యాజమాన్యం, సిబ్బంది,పుర ప్రముఖులు కొనుగోలుదారులు ప్రజలు పాల్గొన్నారు.అదేవిధంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైసీపీ మదనపల్లి ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు.



# సూపర్ సిక్స్ పథకాల విజయవంతం అయ్యాయి : నల్లారి




**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు సూపర్ సిక్స్ పథకాల విజయవంతం కార్యక్రమం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలో జరగనున్నట్లు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన సోమవారం పీలేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల నాయకులు,కార్యకర్తలు,మహిళలు అభిమానులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని, ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని విజయవంతం కార్యక్రమాన్ని పీలేరు పట్టణంలోని మార్కెట్‌యార్డ్‌ఆవరణలోఆగస్టు30వతేదీ ఉదయం 9:30లకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి నియో జకవర్గ వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, మహిళలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు అనుబంధ సంఘాలు, నాయకులు, గ్రామ పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు, క్లస్టర్,యూనిట్‌ఇన్చార్జులు,బూత్‌కన్వీనర్లు,క్షేత్రస్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోరారు.

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో సోమవారం, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వీరభద్ర స్వామికి పంచామృతాభిషేకం రుద్రాభిషేకం అనంతరం మహా మంగళ హారతి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమవారపు కైకర్యాలను భక్తిశ్రద్ధలతో భక్తులకుస్వామివారి ప్రత్యేక పూజలు చేసేలాఏర్పాట్లుచేశారు. తెల్లవారుజామున నుండి పూజారి కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. అధిక సంఖ్యలోభక్తులుపాల్గొని స్వామివారి అభిషేకాన్ని తిలకించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్నిఆలయ నిర్వహకులు అందజేశారు.

# మంత్రి ఆనంని కలిసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రాయచోటి ,మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం ఈరోజు సోమవారం నాడు రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది., ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించడానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాన్యశ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ముందుగా రాయచోటి లోని ఆర్అండ్‌బి స్టేట్ గెస్ట్ హౌస్‌కు విచ్చేయగా అక్కడ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడుఆయన్ని కలుసుకొని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పలువురు ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు, రాష్ట్రస్థాయి, పార్లమెంటు అసెంబ్లీ మండల స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
26 ఆగస్టు 2025

# అంగళ్ళు పెద్దకటవలో బాలుని మృతదేహానికి స్పాట్ పిఎం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం, అంగళ్ళు పెద్ద కటవలో రెండేళ్ల బాలుడు అనుమానాస్పదస్థితిలోమృతి చెందడంఆలస్యంగా వెలుగు చూసింది. మృతుని తల్లి బార్గవి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసులు సోమవారం మృత శిశువుకు స్పాట్ పీఎం నిర్వహించారు. ఆ వివరాలు మదనపల్లె బసిని కొండలో ఉండే దంపతులు భార్గవి, చిన్నరెడ్డప్పలకు ఒక్కగా నొక్క కొడుకుశ్యాంకృష్ణ(02) భార్గవి 15 రోజుల క్రితం పెద్దకటవలోని పుట్టినింటికి వెళ్ళింది. రాత్రి కుటుంబీకులతో కాలక్షేపంచేసింది. మరుసటి రోజు పక్కింటి నీటిసంపులోకొడుకుశవమైఉండడంతోగుర్తించిఅంత్యక్రియలు నిర్వహించారు. అయితే తన బిడ్డ అనుమానాస్పద స్థితిలో చనిపోయాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ మృతశిశువుకు స్పాట్ పిఎం నిర్వహించారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## రక్తదాన ఆవశ్యకత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

– సినీ నటి ఐశ్వర్య రాజేష్ స్పష్టం

– హెల్పింగ్ మైండ్స్ సంస్థ సేవలకు ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రక్తదానానికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రక్తదానం చేస్తే ఆరోగ్యవంతులు అవ్వడం తోపాటుమరొకరిప్రాణాలు కాపాడిన వాళ్ళు అవుతారని ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ పేర్కొన్నారు. సోమవారంమదనపల్లికి విచ్చేసిన సినీనటి ఐశ్వర్య రాజేష్ ను హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మర్యాద పూర్వకంగా కలిసి తమ సంస్థ సేవా కార్యక్రమాలను వివరించి ఆగస్ట్ 28న మదనపల్లెలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హెల్పింగ్ మైండ్స్ సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని కితాబునిచ్చి, భవిష్యత్తులో అవి మరింత విస్తృతం కావాలని ఐశ్వర్య రాజేష్ ఆకాంక్షించారు.

## విద్యాభివృద్ధికి విలువైన సాధనం క్విజ్

ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** విద్యాభివృద్ధికి విలువైన సాధనం క్విజ్ అని క్విజ్ పోటీల ద్వారా విద్యా ప్రయోజనాలు మెరుగుపరుచుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచి, భావనలను బలోపేతం చేస్తాయన్నారు. జ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు, సమస్యా పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహిస్తాయన్నారు. వీటివలన పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతారన్నారు. విద్యార్థులలో గుణాత్మకతను పెంపొందింప చేయడానికి పాఠశాలలో వారానికి ఒకసారి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా విద్యార్థులలో చదువుపట్ల ఆసక్తి పెరిగిందన్నారు. కొత్త ఉత్సాహంతో విద్యార్థులు క్విజ్ పోటీలలో పాల్గొంటున్నార న్నారు. ఈ వారం 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశామన్నారు. విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రము, బహుమతులనుప్రధానంచేశామన్నారు. క్విజ్ పోటీలను సైన్స్ ఉపాధ్యాయులు రవి శంకర్, రెడ్డి శేఖర్, ఓబుల్ రెడ్డి, హేమ ప్రశాంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వినాయక చవితి పండుగను శాంతియుతంగా నిర్వహించుకోండి

జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వినాయకచవితి పండుగ సామాజిక సామరస్యానికి ప్రతీక అని పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన వినాయక చవితి పండుగను శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునేందుకు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలిసి శాంతియుత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సామాజిక సమగ్రతను ప్రతి బింబించే పండుగ అని, ప్రజలు సామరస్యంతో పాల్గొని సాంప్ర దాయబద్ధంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఉపయోగించకుండా, మట్టి వినాయకులను ప్రోత్సహించాలని పండుగ నిర్వాహకులను కోరారు. నిమజ్జన ఘాట్ల వద్ద లైటింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, రక్షణ బృందాలు వంటి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పండుగ రోజుల్లో నిరంతరం విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని, పారిశుధ్యం , మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, అలాగే ఫైర్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని, తదితర అంశాల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా సంబంధిత అధికారులను సూచించారు. పండుగ ఉత్సవాల్లో పాల్గొనే ప్రజలు సాంప్రదాయ విలువలను కాపాడుతూ, మిత వ్యయం పాటిస్తూ, ఇతర మతాల భావాలను గౌరవించేలా ప్రవర్తించేలా అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని, కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ పండుగ సందర్భంలో శాంతి భద్రతలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రాంతాలలో రాత్రిపూట కమిటీ సభ్యులు ఎవరినైనా వాలంటీర్లను నియమించుకోవాలని వారి జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే నిమజ్జనం జరిగే రోజున వాహన డ్రైవర్ బ్రీత్ అనాలసిస్ చేయడం జరుగుతుందని తద్వారా ప్రమాదాలను జరగకుండా చూసేందుకు వీలవుతుందని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను నియమించి పహారాతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తామన్నారు. ఈ శాంతియుత కమిటీ సమావేశం ద్వారా వినాయక చవితి పండుగను సుఖసంతోషాలతో, శాంతి సామరస్య వాతావరణంలో జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు,రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు,డిపిఓ, కాలుష్యం నియంత్రణ మండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పండుగ కమిటీ ప్రతినిధులు, మత పెద్దలు పాల్గొన్నారు.



# అమ్మకాలకు వినాయక విగ్రహాలు సిద్ధం

**పీలేరు మేజర్‌న్యూస్ :** బుధవారం జరిగే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పీలేరు పట్టణంలోని పలు ప్రాంతాలలో వినాయక స్వామి విగ్రహాల కొనుగోలు ప్రారంభమయ్యాయి. ఈ విగ్రహాలు ప్రతి సంవత్సరం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. పది రూపాయల నుండి 50వేల రూపాయల వరకు ఉన్నాయి. మరి కొంత మంది దాతలు ఉచితంగానే మట్టి బొమ్మలను పంపిణీ చేస్తున్నారు. పీలేరు పట్టణంలోని చిత్తూరు రోడ్డులో ఇతర రాష్ట్రాలకు చెందినవారు ఇక్కడికి వచ్చి స్థిరపడి వినాయకుని విగ్రహాలు తయారు చేసి అమ్ముతున్నారు. సుమారు 30 సంవత్సరాలకు మునుపు వినాయక చవితి పండుగ ను పీలేరు ప్రాంత వాసులు పెద్దగా జరుపుకునే వారు కాదు. తొలుత స్థానిక నెహ్రూ వీధిలో వెలసిన కనకా పరమేశ్వరి ఆలయం ఎదుట వినాయక విగ్రహాన్ని ఆర్య వైశ్యులు ప్రతిష్టించారు. రెండు రోజుల తర్వాత ఊరేగింపుగా తీసుకెళ్లి కడప రోడ్డులోని అయ్యప్పనాయని చెరువులో నిమర్జనం చేశారు. ప్రస్తుతం పీలేరు పట్టణంలో సుమారు 150 ప్రాంతాలలో విగ్రహాలను ప్రతిష్టించి ఊరేగింపుగా తీసుకెళ్లిఆచెరువులో నిమజ్జనం చేస్తారు. ఊరేగింపు సమయంలో బళ్లారి డ్రమ్ములు, కేరళ సాంప్రదాయ వాయిద్యాలు,డిజెసౌండ్‌సిస్టం,పిల్లనగ్రోవి, మహిళల నాట్యాలు, కోలాటం ఉంటాయి. ట్రాక్టర్లలో వినాయక విగ్రహాలన్ని విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. కేరళ సాంప్రదాయ వాయిద్యాలను మొట్టమొదటిసారిగా పీలేరులోని కొత్తపేట వాసులుతీసుకువచ్చారు.హిందువులుఈ పండుగను ప్రతి ఇంటిలో తమ స్తోమతను బట్టి జరుపుకుంటారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో అరటి పిలకలు,జిల్లేడు పూలు, మామిడి ఆకులు, దర్భలు, ఎలక్కాయలు, చామంతి పూలు, చెరకు గడులు, రాగి సద్ద కంకులు, సీతాఫలం కాయలు, ఆపిల్‌కాయలు,అత్యంతప్రీతిఅయినాఉండ్రాళ్లను పెడతారు. ఈ పండుగ జాతీయ స్థాయిలో జరుపుకునే అతిపెద్ద పండుగ వినాయకునికి ముద్దుగా మూడు పేర్లు ఉన్నాయివినాయక స్వామినిగణపతి అని,విఘ్నేశ్వరుడని, ఏకదంతుడని అనిపిలుస్తుంటారు. పార్వతి, పరమేశ్వరుల ముద్దుల తనయుడు . ప్రతి శుభ కార్యములకు ముందు వినాయక స్వామి, గణేశుని పూజ తప్పనిసరి ప్రతి ఆలయం ముందర విఘ్నేశ్వర విగ్రహాన్ని పూజించిన తర్వాతనే ఇతర దేవుళ్ళను పూజిస్తారు.



# తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలి

రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజంపేట, పుల్లంపేట,పెనగలూరు, నందలూరు మండలాల్లో తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధచాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మెడికల్ వెరిఫికేషన్‌లో అనేక మంది దివ్యాంగులకు అన్యాయం జరిగిందని,పెన్షన్ రద్దు అయిందని నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ నోటీస్ ని వెనక్కి తీసుకోవాలని మరలా రీ అసెస్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల కుటుంబాలు పెన్షన్ మీద ఆధారపడి ఉన్నాయి కావున తొలగించిన పెన్షన్ వెంటనే పునరుద్ధరించి వారి జీవితంలో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట అధ్యక్షుడు సుబ్బ నరసారెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు చేసిన తప్పా, ప్రభుత్వం చేసిన తప్పా అర్థం కాక దివ్యాంగులు మనోవేదన గురి అవుతున్నారని అవిటితనం దివ్యాంగులకా లేకా కనిపించి కూడా వికలత్వం నిర్ధారించలేని డాక్టర్లకా అని ఏద్దేవా జేశారు. వెంటనే పెన్షన్ను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి విభిన్న ప్రతిభావంతులు, అధ్యక్షులు పాల్గొన్నారు. రాజంపేట విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ వైకల్య శాతాన్ని తగ్గించిందని తిరిగి యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవోకి తొలగించబడినటువంటిపెన్షన్లుతిరిగి పునరుద్ధరించాలని వినతిపత్రం అందించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ వెంకటప్రసాద్,నరసింహులు, వహీద్, పెనగలూరు అధ్యక్షుడు తిరుపాల్,తిరుమల్ రెడ్డి,నందలూరు అధ్యక్షులు శివకోటి తదిరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్టలో ఆధార్ కేంద్రం ఏర్పాటుపై మండల ప్రజల హర్షం



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** మండల ప్రజలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆధార్ సెంటర్ ఒంటిమిట్టలో ప్రారంభమైంది. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కేంద్రాన్ని అధికారులు ప్రారంభించడంతో ప్రజల్లో హర్షం నెలకొంది. ఇప్పటివరకు ఆధార్ నమోదు, సవరణ కోసం కడప పట్టణం వరకు వెళ్లి తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు అదే సేవలు మండల కేంద్రంలో అందుబాటులోకి రావడంతో ప్రజలకు సౌలభ్యం కలగనుంది. ఈ ఆధార్ కేంద్రంలో పలు సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. కొత్త ఆధార్ నమోదు, పేరు, తల్లిదండ్రుల పేరు సవరణ, పుట్టినతేదీ సరిదిద్దుకోవడం, చిరునామా మార్పు, ఫోటో, వేలిముద్రలు, నేత్రపుటాల (బయోమెట్రిక్) అప్‌డేట్, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ లింక్ చేయడం , ఆధార్ -పాన్, ఆధార్ -బ్యాంక్ ఖాతా లింక్ చేయడం, ఇ-ఆధార్ ప్రింట్ తదితర సదుపాయాలు కలవుప్రతి చిన్న పనికోసం బయటకు వెళ్లి గంటల తరబడి క్యూల్లో నిలబడాల్సి వచ్చేది. కొత్త కేంద్రం ఏర్పాటుకావడంతోవృద్ధులు,మహిళలు, విద్యార్థులు, రైతులకు తక్షణ సేవలు లభిస్తున్నాయి. “మనమండలకేంద్రంలోనేఆధార్‌పనులు జరిగిపోతున్నాయి” అంటూ మండలవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ ఆధార్‌నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఉన్నవారు తమవివరాలుసరిచూసుకుని అవసరమైన అప్‌డేట్లు చేసుకోవాలనిఅధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# భక్తి శ్రద్ధలతో పండుగలు నిర్వహించుకోవాలి : సీఐ రమణ

**నందలూరు మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని సోమవారం రాజంపేటరూరల్ సీఐ బివి రమణ ఆధ్వర్యంలో నందలూరు పోలీస్ స్టేషన్ ఆవరణ నందు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది, రాబోవు వినాయక చవితి పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తి భావంతో పండుగ జరుపుకోవాలని కమిటీ సభ్యులను ఉద్దేశించి సిఐ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఎస్సై మల్లికార్జున రెడ్డి, నందలూరు ఎలక్ట్రికల్ ఏఈ సుబ్రహ్మణ్యం , ముస్లిం మత పెద్దలు మరియు అన్ని గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే స్వర్ణాంధ్ర సాధ్యం...పోలిశెట్టి సురేంద్ర

**పీలేరు మేజర్‌న్యూస్** : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని గత ఎన్నికల ప్రచార సభలలో ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చారని ప్రస్తుతం చేనేత కుటుంబాలకు నేతన్న భరోసా పథకం కింద సంవత్సరానికి 25వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు నేత మగ్గాలకు 200 యూనిట్లు , మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నారని చేనేత బట్టలను విదేశాలకు ఎగుమతి చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని పీలేరు నియోజకవర్గం ప్రచార కార్యదర్శి పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి సురేంద్ర సోమవారం తెలిపారు. 2009 నుండి 2014 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చేనేత కార్మికుల సంక్షేమానికి వారు తయారు చేసిన బట్టలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకుఉచితంగా చీరలు, పంచలు ఇచ్చారని ఆర్థిక సమానత్వానికి పిఫోర్



పథకాన్ని అమలు చేయుటకు సర్వే జరుపుతున్నారని, ఇలాంటి ఆలోచన దేశస్థాయిలో ఏ ముఖ్యమంత్రికి రాలేదని వికలాంగులకు సదరం పేరుతో అంగవైకల్యానికిబట్టి నెలకు 6000 రూపాయల నుండి 15వేల రూపాయల వరకు పెన్షన్ అందిస్తున్నారని గత వైసిపి పాలనలో వేల ఎకరాలలో అక్రమ గంజాయి సాగు, నా సిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలను బలి కొన్నారని అక్రమ గంజాయి సాగు బదులు కాఫీ తోటలు పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారని క్వాలిటీ మద్యాన్ని తక్కువ ధరలకు అందిస్తున్నారని, నిరుద్యోగ యువతకు 16347 ఉద్యోగాల నియామకాలకు త్వరలో ఉత్తర్వులు ఇస్తున్నారని ఆయన తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు మంజూరు చేసి తొలివిడతగా 7000 రూపాయలు రైతుల ఖాతాలో వేశారని, ఈనెల 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించారని రైతులకు నిరుద్యోగులకు మహిళలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ఎడలేని నమ్మకం కలిగిందని వచ్చే నాలుగు సంవత్సరాల పాలనలో స్వర్ణాంధ్ర అవుతుందని పోలిశెట్టి సురేంద్ర తెలిపారు.

# వైయస్సార్ సర్కిల్ వద్ద మోటార్ షెడ్ తొలగింపు

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కార్యదర్శి కొత్తపల్లి రామసుబ్బారెడ్డి



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి గ్రామపంచాయతీకి సంబంధించిన వైయస్సార్ సర్కిల్ సత్యమ్మ వీధి వద్ద పాత మోటర్ షెడ్డు గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ షెడ్డును జెసిబి సహాయంతో తొలగించారు. చిట్వేలి గ్రామపంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి రామసుబ్బారెడ్డి. వెల్లడించారు. సోమవారం, చిట్వేలి గ్రామపంచాయతీలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి 7 నుండి 8 గంటల లోపల జెసి బి సహాయంతో సత్యమ్మ వీధికి చెందిన కొందరు వినాయకుని విగ్రహం ఏర్పాటు కోసం ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించడం చట్టపరమైన నేరమని అటువంటి వారిపై పంచాయతీ చర్యలు తీసుకోవాలని చిట్వేలి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సత్యమ్మ వీధిలోని ప్రజలకు అందరూ షెడ్యూల్ను ఎలాంటి ముందస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా జెసిబి సహాయంతో పూలదొయడం జరిగిందని ఈ విషయంపై తగు చర్యలు చట్టపరమైన విధానాలను చూపుతూపాత్రికేయులసమావేశంలో వివరించారు. ఆ షెడ్డు నిర్మాణం చేపట్టిన విధానాన్ని అప్పటి నాలుగు దిక్కులు విస్తీర్ణ వివరాలను పూర్తిస్థాయిలో పోలీసులు తప్పు చెప్పామన్నారు. కూల్చివేసే సమయంలో నాకు ఫోన్ చేయగా మా సిబ్బందిని అక్కడికి పంపిస్తే వారు లెక్కచేయకుండా ఆ పాత షెడ్డును తొలగించారని ఆయన అన్నారు. ఈ విషయంపై డివిజన్ అధికారికి జిల్లా అధికారికి మండల అధికారికి పూర్తి సమాచారం అందజేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ స్థలాలపై ఇటువంటి చర్యలు మంచివి కాదని ఆయన తెలియజేశారు. పూర్తి వివరాలను పోలీసులు సేకరించి తగు చర్యలు తీసుకొని పంచాయతీరాజ్ చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరినట్లు వివరించారు.



# జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పాటూరు విద్యార్థులు



**నందలూరు మేజర్ న్యూస్:** ఈనెల 24వ తేదీన రాజంపేట గవర్నమెంట్ హై స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన లినందలూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎం యేసుప్రియ మరియు ఎస్ మన్సూర్ ఈ సందర్భంగా పాటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవిలతలి మాట్లాడుతూ, రాజంపేటలో జరిగినటువంటి బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్స్ సెలక్షన్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి పాటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈనెల 29,30,31వ తేదీల్లో ప్రకాశం జిల్లా లోని చేవూరు లో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో యేసు ప్రియ మరియు మన్సూర్ పాల్గొంటారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ సుదర్శన్ రాజు గారు, పాఠశాల పీడి సుస్మిత , పిఈ టి జగన్ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు శుభాశీస్సులు తెలియజేశారు..

# బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా పనతల సురేశ్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలానికి చెందిన పనతల సురేష్‌ను ఎస్సీ మోర్చ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియ మిస్తూ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన పెనగలూరు మం డలం పొందలూరుకు చెందిన సురేశ్ గతంలో బీజేపీ యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా, ఏబీవీపీ రాష్ట్ర, జాతీయ కార్యదర్శిగా కీలక బాధ్యతలను నిర్వర్తించారు. ఆయన 2019లో బీజేపీ తరపున రైల్వే కోడూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పనతల సురేష్‌కు అభినందనలు తెలియజేశారు.

# ఫాక్స్ కాన్ కంపెనీలో ఉద్యోగం సాధించిన విశ్వం కళాశాల విద్యార్థి

## - అభిందించిన కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి

**కురబలకోట,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,కురబలకోట మండలం అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థికి చైనా కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ చెన్నై నందు టెక్నికల్ సపోర్ట్ జాబు 800 యుఎస్ డాలర్స్ సుమారుగా రూ. 70 వేల శాలరీతో ఉద్యోగం సాధించాడు. నాగార్జున డిప్లమా ఇఇఇ చదివి తర్వాత విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు బిటెక్ గవర్నమెంట్ కోట ద్వారా ఫ్రీ సీట్ సాధించి,రెండు సంవత్సరాలలోనే ఇలాంటి అవకాశాన్ని సాధించాడు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం పాలన్నగారిపల్లి నందు నివసిస్తున్న నాగార్జున తండ్రి రాజా తల్లి రానెమ్మ,అన్నయ్య నాగేంద్ర వ్యవసాయం చేస్తూ నాగార్జునను చదివిస్తున్నారని వారి సపోర్ట్ ఎంతగానో ఉందని తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ ఈఈఈ డిపార్ట్మెంట్ హెచ్ఓడి,అధ్యాపకులు మరియు డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప మోరల్ మరియు టెక్నికల్ సపోర్ట్ అందించారని,వారి ద్వారానే ఈ జాబ్ సాధించినాని తెలియజేశాడు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు అత్యాధునిక సౌకర్యాలతో,అతి ఉత్తమమైన డెడికేటెడ్ ఫ్యాకల్టీ మెంబర్స్ ఉన్నారని,వారి ద్వారా ఎలాంటి జాబు అయిన సాధించవచ్చునని తెలియజేశాడు. విశ్వం నందు క్వాలిటీ ట్రైనింగ్ అందిస్తున్నారని వెల్లడించారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రవి,అధ్యాపకులు,వివిధ విభాగాల డీన్స్ మరియు హెచ్వోడీస్,వైస్ ప్రిన్సిపల్ టీఎస్ గౌస్ బాషా,ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి తనను అభినందించారని తెలియజేశాడు.



# దొంగలు బాబోయ్ దొంగలు

■ మాధవరం -1గ్రామ పంచాయతీలో వరుస చోరీలు ■ దొంగతనాల కేసుల్లో రికవరీ సాధించని పోలీసులు






**సిద్దవటం, మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని ఎస్.కే.ఆర్ నగర్, బంగారు పేట లో వరుస చోరీలు ప్రజలు బేంబేలెత్తుతున్నారు. ఆదివారంఒక రోజులోనే 5 గృహాల్లో దొంగతనాలు చోటు చేసుకోవడం గమనార్హం. పగలు రెక్కీ నిర్వహించి రాత్రి చోరీలకు పాల్పడుతూ బాధితులను ఉక్కిరిబిక్కిరికి గురి చేస్తున్నారు. రాత్రివేళల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా.. చోరీలు మాత్రం ఆగడంలేదు. దొంగలు తాళం వేసిన ఇళ్లను ఎంచుకుని నగదు, బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస దొంగతనాల నేపథ్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యంగా మారిందని మరి కొందరు పేర్కొన్నారు. సిద్దవటం మండలంలోని మాధ వరం-1 గ్రామ పంచాయతీ ఎస్.కే.ఆర్ నగర్‌కు చెందిన శ్రీరాందాసు వెంకట రమణ, బొడిచర్ల వెంకటేశ్వర్లు, జొన్నాదుల వెంకట సుబ్బయ్య గృహాల్లో చోరి జరిగింది. అలాగే బం గారుపేటలోనూకలవెంకటసుబ్బయ్య గృహం లోని 10 తులాల బంగారు, 2 లక్షలు నగదు, కె నరసమ్మ గృహాల్లో ఆదివారం తెల్ల వారుఝామున చోరి జరిగింది. గుర్తు తెలియని



నలుగురు దుండగలు ఐదు గృహాల్లో చోరికి పాల్పడినట్లు సమాచారం. నలుగురు దుండగలకు సంబందించినదృశ్యాలుసీసీపుటేజీల్లో నమోదయినట్లు తెలుస్తుంది. బంగారుపేటకు నూకల వెంకట సుబ్బయ్య గృహంలో జరిగిన చోరి ఘటనకు సంబందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకుసిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేశారు. ఇప్పటివరకు మాధవరం-1 గ్రామ పంచాయతీలో నమోదైనచోరికేసుల్లో రికవరీ సాధించకపోవడంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి చోరిలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నూకుల వెంకటసుబ్బయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారిస్తున్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలోమాదకద్రవ్యాలనుపూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 530 ఉన్నత పాఠశాలలో ఇప్పటికీ 430 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని త్వరితగతిన మిగతా స్కూల్స్ నందు పూర్తిస్థాయిలో ఈగల్ క్లబ్స్ త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రతినెల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు ఇంకా అవగాహన కార్యక్రమాలు పెంచాలని తెలిపారు. మందుల షాపుల యందు డాక్టర్ రాసిన చీటీలు లేకుండామందులు ఇవ్వరాదని, తరచూ మందుల షాపులను తనిఖీలు చేయాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. అడిషనల్ఎస్పీవెంకటాద్రి మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ వారికి ఇప్పటికే 735 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఇంకా ఈ కార్యక్రమాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈగల్ టిం ద్వారా డ్రగ్స్ వద్దు బ్రో, అనే కార్యక్రమాలనునిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే కాలేజీలు స్కూల్లో పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల లో ఎలాంటి సిగరెట్టు, పొగాకు తదితర వస్తువులను అమ్ముకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 882 కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే సిసిటీవీ, డ్రోన్ల ద్వారాపర్యవేక్షించడం జరుగుతు న్నదనితెలిపారు. ఇంకా అవగాహన కార్యక్రమాన్ని పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం గంజాయి డ్రగ్స్ మధ్యలోచీకటిలో పడిపోకు, సామూహిక సంకల్పం సమాజ శ్రేయస్సు, జీవితం ఒక వరం దాన్ని మత్తులో నాశనం చేయవద్దు, గంజాయి డ్రగ్స్‌రహితసమాజంకోసం ముందడుగు, డ్రగ్స్ గంజాయి బానిసత్వం నుండి బయటకు రండి తదితరులుపోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ఆవిష్కరించారు. ఈసమావేశంలో మదనపల్లిసబ్‌కలెక్టర్‌చల్లా కళ్యాణి, డిఆర్ఓ మసూదన్ రావు,రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఏఈఎస్ జోగేంద్ర, డి.ఎస్.పి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

రూలర్ సీఐ వెంకటేశ్వర్లు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** వినాయకుని విగ్రహాలు ఏర్పాటుకు మండపాల కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని కోడూరు రూలర్ సీఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ తేదీ నుండి తొమ్మిది రోజుల పాటు మండపాలలో విగ్రహాలను ఏర్పాటు కోసం అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వినాయకుడి విగ్రహాలు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చి పూర్తి వివరాలు ఇచ్చి అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు. వినాయక నవరాత్రులు ముఖ్యమైనదని పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పోలీసుల నిబంధన లకు లోబడి వేడుకలు ప్రాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డీజే లు అశ్లీల నృత్యాలు మండపాల వద్ద సినిమా పాటలు పార్టీ జెండాలు ఉండకూడదన్నారు. డీజే లు వద్దు మట్టి వినాయకుని విగ్రహాలు ముద్దు అన్న నినాదంతో అందరూ పర్యావరణాన్ని కాపాడేందుకు కూడా విగ్రహాల ఏర్పాట్లు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఆయా కమిటీ సభ్యులుగా ఏర్పడిన వారు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. నిబంధనలను పాటించాలని పాటించకుండా మండపాల నిర్వహకులు వ్యతిరేక శక్తులుగా మండపాల వద్ద మందు తాగి చిందులేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నిమజ్జనానికి వెళ్లే సమయంలోతగుజాగ్రత్తలు తీసుకొని సాయంత్రం ఐదు గంటల లోపే చెరువులోనిమజ్జనంచేసేలా సమయం వృధా కాకుండా ముందుగానే అన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన మండల వ్యాప్తంగా ఉన్న మండపాల నిర్వహకులకు తెలియజేశారు.

## షూటింగ్ బాల్ జట్టుకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లోని ఆరుగురు విద్యార్థులు అన్నమయ్య జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఆదివారం మదనపల్లెలోని గ్రీన్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ జునైద్ అక్బరీ, కార్యదర్శి గౌతమీ ఆధ్వర్యంలో జూనియర్స్ షూటింగ్ బాల్ అన్నమయ్య జిల్లా బాల, బాలికల జట్ల ఎంపిక జరిగింది. ఈ ఎంపికల్లో జిల్లా నుండి పలు పాఠశాలల నుండి వందల మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. మండలంలోని కన్నెమడుగు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినిలు రిషిత, ప్రియా వల్లికతో పాటు స్టాండ్ బైగా స్వాతి ఎంపికయ్యారని పీడి ఖాదర్బాషా తెలిపారు. అదేవిధంగాకమ్మలపల్లిమోడల్‌స్కూల్‌నుండిఇంటర్మీడియట్ చదువుతున్న గౌస్ మహమ్మద్, టెన్త్ విద్యార్థిని కరి మున్నిసా, 9వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఎంపికైనట్లు పీడి లత చెప్పారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులనుఎంఈఓలుత్యాగరాజు,నాగసుబ్బరాయుడు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, హెచ్ఎంమదన్మోహన్,ఎస్ఎంసిచైర్మన్లు,అధ్యాపకులు, ప్రజలు ప్రశంసించారు.

## యువతి అదృశ్యం



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం పరిధిలో గల డి బి ఎన్ పల్లె లో నివాసం ఉంటున్న పదిరే పెద్ద పుల్లయ్య కుమార్తె కనిపించటం లేదని రాజంపేట పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయటం జరిగింది. వివరాలలోకి నంద్యాల జిల్లా చాకిరేవు గ్రామంకు చెందిన పుల్లయ్య రాజంపేట లో నైటీల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నడు. అతనికి ముగ్గురు కుమార్తెలు,ఇద్దరు కుమారులు. రోజులాగే సోమవారం వ్యాపార నిమిత్తం ఉదయం 4 గంటలకి వెళుతూ ఉండగా పెద్ద కుమార్తె శైలజ (19) ఉదయం కాలకృత్యాల నిమిత్తం బయటికి వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని తనకి టిఫిన్ తినటానికి డబ్బు ఇవ్వడం కోసం వేచి ఉండగా ఎంత సేపటికి రాకపోవటంతో రాజంపేట లో పుల్లయ్య మరియు అతని సోదరుడు వెతికి ఆచూకీ లభించకపోవటంతో రాజంపేట పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయటం జరిగింది. కేసు ఫైల్ చేసిన టౌన్ ఎస్ ఐ వెంకటేష్ కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు. అమ్మాయి ఆచూకీ తెలిసిన యడల క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వాలని రాజంపేట టౌన్ ఎ ఐతెలిపారు. సిఐ నంబర్ 9121100569, ఎస్ ఐ నంబర్ 9121100570

## ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి

ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి సూచనలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు సోమవారం కార్పొరేట్ ఎసెన్షియల్స్ : కాలేజీ నుండి కెరీర్ గ్రూమింగ్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్‌కి సాఫ్ట్‌వేర్ పరిశ్రమ నిపుణులు బృంద నాయకులు డైరెక్టరీలు టెక్ వేద టెక్నాలజీస్ డిఎస్కె సొల్యూషన్స్ నుండి బి.సునీల్,కెవిఎన్ కిషోర్,దినేష్ రాజు,సూర్య నారాయణ రెడ్డి,రాజీవ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతు కార్పొరేట్ అవసరాలకు తగినట్టుగా తమ నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరంవిద్యార్థులకుడేటాఎనాలిటిక్స్,డేటాఇంజనీరింగ్, సైబర్ సెక్యూరిటీలపై అవగాహన సదస్సు,అలాగే కార్పొరేట్లలోనికి విద్యా ర్థులు ఎలా మసలుకోవాలో,వచ్చినఅవకాశాలనుఎలాఅందిపుచుకోవాలో తేలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మాట్లాడుతూవిద్యార్థులుఇలాంటిప్రోగ్రాంలో పాల్గొని తమ నైపుణ్యాలని పెంచు కోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన రెడ్డి,అధ్యక్షుడు ఎం.నాగమల్లా రెడ్డి,కన్వీనర్ డాక్టర్‌పి.గంగాధర్‌రెడ్డి, హెచ్.ఓ.డీలు,డీన్స్,కో-ఆర్డినేటర్స్‌విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీకు అంకితభావంతో సేవలు అందించిన షేక్ షఫీ ఉల్లాను గుర్తించని నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన షేక్ షఫీ ఉల్లాసాహెబ్ గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలను అందిస్తున్నారు. శాసనసభ్యుల ఎంపీటీసీల, సర్పంచ్‌ల ఎన్నికలలో ఇతనికి అప్పగించిన బాధ్యతలను తన సొంత ఖర్చులతో అభ్యర్థుల ఎంపికకు ప్రధాన పాత్ర పోషించారు. ఈ విషయం పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కూడా బాగా తెలుసు పీలేరులో స్థిరపడిన షఫీ ఉల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ స్వయంకృషితో ఎదిగారు. సుమారు 100 మందికి తాను కొనుగోలు చేసిన జాగాలలో ఇంటి జాగాలను ఇచ్చారు. పీలేరు మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా 2014లో పోటీ చేశారు అయితే కలకడకు చెందిన రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు పోటీపడ్డారు. అప్పట్లో పీలేరు నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ సహకరించలేదు. ఈ వ్యవహారంపై తిరుపతిలోని రహదారి శాఖ అతిథి గృహంలో అందరూ సమావేశమయ్యారు. అధ్యక్షుని ఎంపిక రణరంగంగా మారింది. ఒక దశలో ఒకరిపై ఒకరు పెప్పర్ గ్యాస్ స్ప్రే చేసుకున్నారు. మూడు సంవత్సరాల పాటు అధ్యక్ష ఎన్నికలు జరగలేదు. ప్రస్తుతం సంవత్సరానికి మునుపు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు ఎక్కువ మెజారిటీ వచ్చుటకు కృషి చేశారు. రెండు నెలలకు మునుపు కడపలో జరిగిన మహానాడుకు 20 వాహనాలతో కార్యకర్తలను అభిమానులను తీసుకెళ్లారు. 20 సంవత్సరాలలో పార్టీ కోసం సుమారు కోటి రూపాయలు ఆయన సొంత నిధులు ఖర్చు చేశారు. ఈ విషయం శాసనసభ్యునికి కూడా తెలుసు పార్టీపరంగా కీలక పదవులన్నీ అగ్రకులస్తులకే ఇస్తున్నారని మైనారిటీలకు మాత్రం కరేపాకు లాగా వాడుకుని పక్కన పెడుతున్నారని విమర్శలు ఉన్నాయి. గత 12 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిపై పత్రికల ద్వారా ప్రకటనలు కూడా ఇస్తున్నారు. పార్టీకే కాక మైనారిటీల సంక్షేమానికి సహకరిస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పీలేరు గడి చిన్నమండెం గ్రామాలలో పేద బాలురకు ఉచిత ఖత్నా తోపాటు నిత్యవసర సరుకులు పంపిణీ, రంజాన్ నెలలో ఉపవాసం ఉండే వారిని సహేరి సమయంలో పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు షేక్ షఫీ ఉల్లా సాహెబ్‌ఇలాంటి వ్యక్తిని రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ పదవిని ఇప్పించాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరు వాసులు కోరుతున్నారు.

# సంభేపల్లె గుహేశ్వరి పసుపతినాథ ఆలయంలో భక్తిశ్రద్ధల సందడి

సోమవారం ఉదయం ప్రారంభమైన విశేష కార్యక్రమాలు - అన్నమయ్య సంకీర్తనలతో ఆధ్యాత్మిక తృష్ణ తీరిన భక్తులు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంభేపల్లె గ్రామంలోని గుహేశ్వరి పసుపతినాథ ఆలయం సోమవారం ఉదయం నుంచే భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి మరియు అమ్మవార్లకు నిర్వహించిన విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకార దర్శనం భక్తులను ఆధ్యాత్మిక ఉత్సాహంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్నమాచార్య ప్రాజెక్ట్‌ఆధ్వర్యంలోనిర్వహించినఅన్నమయ్య సంకీర్తన కార్యక్రమం భక్తులను భక్తిసాగరంలో తేల్చింది. హరిదాసుగా జి .అనసూయ సేవలు అందించగా, కె.జయచంద్రయ్యగాత్రంలో ఆలపించిన సంకీర్తనలు భక్తులను పరవ శింపజేశాయి. వయోలిన్ లో ఎన్ గురు ప్రసాద్,మృదంగం పై ఎన్ హరికృష్ణ చక్కటి సంగీత సహకారం అందించారు. ప్రతి సంకీర్తన ఆలయప్రాంగణాన్నివైకుంఠాన్నితలపించేలా మార్చగా, భక్తులు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. అనంతరం స్వామివారికి విశేష అలంకార దర్శనంనిర్వహించబడగా, భక్తులకు ప్రసాద వితరణ కూడా చేపట్టారు. గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాలనుండిభక్తుల అధిక సంఖ్యలో హాజరవ్వడం విశేషం. ఈపుణ్యకార్యంలో పాల్గొనడం ద్వారా భక్తులు పసుపతినాథుని అనుగ్రహానికి పాత్రులయ్యారు.

# టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షునిగా అవకాశం కల్పించండి

- పార్టీ పెద్దలకు డాక్టర్ పి.సురేంద్రయాదవ్ విజ్ఞప్తి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ పార్టీ కమిటీల,అనుబంధ కమిటీల ఎన్నిక సమావేశం రాయచోటిలోని సుధ కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు డా.పి.సురేంద్ర యాదవ్ హాజరయ్యారు. ఈ సమావేశానికి పార్లమెంట్ పార్టీ పరిశీలకులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు మరియు కార్యదర్శుల ఎన్నిక కోసం వచ్చిన త్రిసభ్య కమిటీ సభ్యులు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,అప్కాబ్ చైర్మన్ గన్ని రామాంజనేయులు,కర్నూల్ డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరావు యాదవ్ ఉన్నారు. కమిటీ సభ్యుల సూచనల మేరకు విజ్ఞప్తిని ఇవ్వడం జరిగింది. పార్లమెంట్ పరిధిలో గతంలో బీసీ కార్యవర్గంలో అందించిన సేవలను పరిశీలించి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని త్రిసభ్య కమిటీ సభ్యులను ఆయన కోరినట్లు తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ దాడులు,దౌర్జన్యాలను ఎదురొడి నిలబడి,కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేయడం జరిగిందన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కమిటీలో పలు నియామకాలు

- ఏపీ కిసాన్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా సింగం రామకృష్ణా రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు రాష్ట్రవ్యాప్తంగా కొత్త కమిటీ సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా,మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా సింగం రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇంత గౌరవప్రదమైన పదవి ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ లకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ నియామకంతో అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సింగం రామకృష్ణా రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# గోళ్ళపల్లి పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం

అధికారులు మాటలు బేఖాతర్

**బి కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలం గోళ్ళపల్లి పంచాయతీ సచివాలయంలో దాదాపు నెల రోజుల క్రితం ప్రజలు దాహార్తి కోసం గౌరవ నియోజవర్గ ఇన్చార్జి జయ చంద్రారెడ్డి గారి చరవతో మంచినీటి ఆర్ వో ప్లాంట్ మంజూరు అయింది వెంటనే సచివాలయంలో ప్లాంట్ పనులను పూర్తి చేశారు ఆ ప్లాంట్ కు నెల రోజుల నుండి పంచాయతీ బోరు నుండి ఆర్వో ప్లాంట్ ట్యాంకుకు నీటి సరఫరా పైపులైను అమర్చాలని అక్కడ పనిచేస్తున్న సెక్రటరీకి. తెలియజేశాము నెల నుండి కనీసం పైపులైను వేయలేదు మండల అధికారులు ఆ సెక్రటరీకి పలుమార్లు చెప్పిన నాకేమీ తెలియనట్లు వ్యవహరిస్తుంది దీంతో ప్లాంట్ ఏర్పాటు చేసిన నీళ్లు త్రాగలేకపో తున్నామని సెక్రటరీ పై పంచాయితీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ఆర్ ఓప్లాంట్ కు పైపులైను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాష్ట్ర మంత్రులు టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్.ఏ మస్తాన్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా,క్రీడ యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనంనారాయణరెడ్డిలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు, మదనపల్లినియోజకవర్గటిడిపిముఖ్యనేతఎస్.ఏ.మస్తాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం రాయచోటిలో అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల ఎన్నిక విషయమై సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు,టిడిపి ఎమ్మెల్యేలు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఇదే సమావేశానికి హాజరైన ఎస్.ఏ మస్తాన్ రాష్ట్ర మంత్రులు,పార్టీ ఎమ్మెల్యేలను మర్యాద పూర్వకంగా కలిశారు. మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపైనఈసందర్భంగామంత్రులదృష్టికితీసుకువచ్చారు. మదనపల్లిలోకూటమిప్రభుత్వంఅధికారంలోకివచ్చినతర్వాతజరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రులు దృష్టికి మస్తాన్ తీసుకెళ్లారు.



# మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె శ్రీ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టుకు రూ 17 లక్షలు విరాళం అందింది. మండలంలోని ఎర్ర సానిపల్లి సర్పంచ్ సుగుణ, వీరభద్ర కుటుంబ సభ్యులు మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టుకు సోమవారం రూ 17 లక్షలు ట్రస్ట్ సభ్యులు సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మురళి లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి భక్తులకు అన్నదానం చేస్తున్న అన్నదాన ట్రస్టుకు విరాళం అందజేయడం మా పూర్వజన్మ సుకృతమని తెలిపారు. దాతల దాతృత్వం పై ట్రస్టు సభ్యులు కొనియాడారు.

